**పత్రికా ప్రకటన** **తేదీ:25.09.2025**

**ద్విచక్ర వాహనాలు దొంగతనం చేసిన దొంగలను అరెస్ట్ చేసిన ఒంగోలు సి.సి.ఎస్ మరియు తాలుకా పోలీసులు**

**సుమారు 13,50,000/- రూ. విలువ గల 19 ద్విచక్ర వాహనాలు స్వాధీనం**

**ముద్దాయి వివరాలు**

**1)తాళ్లూరి గాబ్రియల్, తండ్రి దావీదు, వయస్సు: 19 సంవత్సరాలు, గురువాయపాలెం గ్రామం, నరసరావుపేట మండలం, పల్నాడు జిల్లా.**

**2)బండారు నవీన్ తండ్రి ఇరుమయ్య, వయసు: 19 సంవత్సరాలు, గురువాయపాలెం గ్రామం, నరసరావుపేట పల్నాడు జిల్లా**

**మరియు చట్టంతో సంఘర్షణ పడిన బాలుడు (Juvenile Conflict with Law).**

**కేసు నేపధ్యం: వీరిది స్వస్థలం గురువాయపాలెం గ్రామం, నరసరావుపేట మండలం, పల్నాడు జిల్లా. ముగ్గురూ ఒకే ఊరికి చెందినవారు కావడంతో స్నేహితులుగా ఉండి, జల్సాలకు అలవాటు పడి సులభంగా డబ్బులు సంపాదించాలని పలు ప్రదేశాలలో నిలిపివున్న ద్విచక్ర వాహనాలను దొంగిలించారు. బండారు నవీన్ మరియు ఒక మైనర్ (Juvenile) పై నరసరావుపేట I టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 6 ద్విచక్ర వాహనాల దొంగతనానికి సంబంధించిన కేసులు నమోదు అయ్యాయి.**

**ముద్దాయి దొంగతనం చేసిన కేసు వివరాలు:**

**ఒంగోలు I టౌన్ పి.ఎస్ పరిదిలో: 5 బజాజ్ పల్సర్ మోటార్ బైకుల కేసులు -5**

**ఒంగోలు II టౌన్ పి.ఎస్ పరిదిలో: 3 HF డీలక్స్ మోటార్ బైకుల కేసులు -3**

**ఒంగోలు తాలూకా పి.ఎస్ పరిదిలో: 1 KTM DUKE బైక్ కేసు-1, 1 Honda Unicon బైక్ కేసు-1,**

**3 బజాజ్ పల్సర్ మోటార్ బైకుల కేసులు -3, 3 HF డీలక్స్ మోటార్ కేసులు -3**

**టంగుటూరు పి.ఎస్ పరిదిలో: 1 Honda CB Shine మోటార్ బైక్ -1, 1 Hero Passion Pro మోటార్ బైక్, కేసులు-2**

**అద్దంకి పి.ఎస్ పరిదిలో: 1 బజాజ్ పల్సర్ మోటార్ బైకు**

**అరెస్టు వివరాలు: ఈ కేసును ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు ., ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు SDPO, ఒంగోలు R. శ్రీనివాస రావు గారి ఆధ్వర్యంలో ఒంగోలు సి.సి.ఎస్ CI S. జగదీష్, తాలూకా CI T. విజయకృష్ణ , SI హరిబాబు మరియు ఒంగోలు సి.సి.ఎస్ సిబ్బంది రెండు బృందాలుగా ఏర్పడి అన్ని కోణాలలో దర్యాప్తు ప్రారంభించి, ఈరోజు తేది 25.09.2025 ఒంగోలు పట్టణంలోని, నేతాజీ కాలని అవుట్ కట్స్ వద్ద పై ముగ్గురిని అదుపులోనికి తీసుకొని వీరి వద్ద నుండి 19 ద్విచక్ర వాహనాలు స్వాధీన పర్చుకున్నారు.**

**అభినందన:పై కేసులను చేధించటంలో ప్రతిభ కనపరిచి, చోరి కాబడిన ద్విచక్ర వాహనాలు రికవరీ చేసిన ఒంగోలు సి.సి.ఎస్ *CI S.* జగదీష్, తాలూకా *CI T.* విజయకృష్ణ, *SI* హరిబాబు మరియు ఒంగోలు సి.సి.ఎస్ సిబ్బంది *SI. V.* వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ *Sk.* ఖాజావలి, కానిస్టేబుల్స్ *K.* రవి, *Ch.* అంజిబాబు, *P.* రఘు లను ప్రకాశం జిల్లా ఎస్పీ, శ్రీ వి. హర్షవర్ధన్ రాజు., ఐపీఎస్ గారు అభినందించారు.**




